# ఆధునిక ప్రపంచం

1. బైజాంటైన్ క్రైస్తవ సామ్రాజ్యానికి రాజధానిగా ఉన్న కాన్‌స్టాంటి నోపుల్ పట్టణాన్ని తురుష్కులు ఏ సంవత్సరంలో వశపర్చుకున్నారు?

– క్రీ.శ. 1453

2. గ్రీక్ నాగరికతలకు, విద్వాంసులకు నిలయంగా ఉన్న పట్టణం?

– కాన్‌స్టాంటి నోపుల్

3. కాన్‌స్టాంటి నోపుల్‌ను తురుష్కులు ఆక్రమించుకున్న తర్వాత గ్రీక్ విద్యావంతులందరూ ఏ నగరానికి తరలి వెళ్లారు?

– రోమ్

4. మార్కోపోలో అనే యాత్రికుడు ఏ దేశంవాడు?

– ఇటలీ

5. మార్కోపోలో తూర్పు దేశాలతోపాటు ఏ ఏ దేశాలను పర్యటించాడు?

– ఇండియా, చైనా, జపాన్

6. ఆఫ్రికా తూర్పు తీరాన్ని సముద్ర మార్గం ద్వారా ప్రయాణించి పటాలను తయారు చేయించిన హెన్రీ ఏ దేశంవాడు?

– పోర్చుగీసు (1492లో)

7. ఆఫ్రికా దక్షిణ తీరంలో గుడ్‌హోప్ అగ్రం చేరుకున్న యూరోపియన్?

– బార్త్‌లో మ్యోడియాజ్

8. వాస్కోడిగామా(పోర్చుగల్) భారతదేశంలో కాలికట్‌కు ఏ సంవత్సరంలో చేరాడు?

– క్రీ.శ.1498

9. ఇండీస్ దీవులను మొదటగా కనుగొన్న ఇటలీ యాత్రికుడు?

– కొలంబస్

10. అమెరికాను కనుగొన్న అమెరిగో విస్పూచి ఏ దేశం వాడు?

– ఇటలీ

11. లాటిన్ అమెరికాను కనుగొని స్పెయిన్‌కు వలసలుగా మార్చిన అన్వేషకులు?

– కార్ట్స్, పిజారో

12. దక్షిణ అమెరికా అగ్రం మీదుగా ఇండియాను చేరిన మొదటి యాత్రికుడు?

– మాజిలాన్ (పోర్చుగీసు)

13. మాజిలాన్ ప్రయాణించిన మహాసముద్రం అట్లాంటిక్ మహాసముద్రం కంటే ప్రశాంతంగా ఉండటం వల్ల దానికి ఏ పేరు పెట్టారు?

– పసిఫిక్ మహాసముద్రం

14. మాజిలాన్ మరణించిన ప్రదేశం?

– ఫిలిప్పైన్ దీవులు

15. ప్రపంచాన్ని చుట్టివచ్చిన మొదటి ఇంగ్లండు నావికుడు?

– ఫ్రాంసిస్ డ్రేక్

16. పునరుజ్జీవనం అంటే?

– మళ్లీ జన్మించుట

17. పునరుజ్జీవన ఉద్యమం ఎక్కడ ఆరంభమయింది?

– ఇటలీ (రోమ్, మిలాన్, ఫ్లారెన్స్)

18. మత దురాచారాలను ప్రశ్నిస్తూ రచించిన ‘డివైన్ కామెడి’ ని రాసినవారు?

– డాంటే(ఇటలీ)

19. యూరప్ కళారంగంలో త్రిమూర్తులుగా పేరు గాంచినవారు?

– లియోనార్డో డావిన్సీ, మైఖలాంజిలో, రాఫెల్

20. 'ది మోనాలిసా', 'ది లాస్ట్ సప్పర్' అనే ప్రపంచ ప్రఖ్యాతి చెందిన చిత్రకళా ఖండాలను వేసినవాడు?

– లియోనార్డో డావిన్సీ

21. ముద్దులొలికే శిశువుగా జీసస్, మేరిమాత అమృతమందించే మాతగా ఉన్న శిల్పాన్ని చెక్కినవారు?

– మైఖలాంజిలో

22. మతాధికారుల విలాసమయ జీవితాన్ని హేళన చేస్తూ ఇరాస్మస్ అనే డచ్ రచయిత రాసిన గ్రంథం?

– 'ఇన్‌ప్రెయిజ్ ఆఫ్ ఫాల్లీ'

23. యుథోపియా (Utopia) అనే గ్రంథ రచయిత?

– థామోస్ మోర్

24. మతానికి రాజకీయానికి సంబంధం లేదని నిరూపించిన మాకియవెల్లీ గ్రంథం?

– ది ప్రిన్స్

25. మధ్యయుగంనాటి వీరులను అవహేళనచేస్తూ 'డాన్ క్విటె' అనే గ్రంథాన్ని రాసినవారు?

– సెర్వాంటిస్ (స్పెయిన్)

26. ముద్రణా యంత్రాన్ని కనుగొన్నవాడు?

– జాన్ గుటెన్ బర్గ్

27. ముద్రణాయంత్రం ద్వారా ముద్రించిన మొదటి గ్రంథం?

– బైబిల్

28. శాస్త్రీయ విజ్ఞానాన్ని ఎక్కువగా ఎవరి రచనలు ప్రోత్సహించాయి?

– బెకన్ రచనలు

29. భూమి విశ్వానికి కేంద్రమనే నమ్మకాన్ని తప్పు అని రుజువు చేసిన గ్రీక్ విద్వాంసుడు?

– అరిస్టార్కెస్

www.sakshieducation.com

30. భూమి సూర్యుని చుట్టూ తిరిగే గ్రహమని ప్రతిపాదించిన వారిలో ప్రథముడు?

– కోపర్నికస్ (పోలెండ్)

31. కోపర్నికస్ సిద్ధాంతాన్ని అంగీకరించని ఈజిప్ట్‌కు చెందిన ప్రసిద్ధ ఖగోళ శాస్త్రజ్ఞుడు?

– టాలెమి

32. ఎవరి సిద్ధాంతం బైబిల్‌కు వ్యతిరేకంగా ఉందని మతాధికారులు ఒప్పుకోలేదు?

– కోపర్నికస్ సిద్ధాంతం (సూర్యకేంద్రక సిద్ధాంతం)

33. దూరదర్శిని(టెలిస్కోప్)ని రూపొందించినవారు?

– గెలీలియో

34. గ్రహాలన్నీ వాటి కక్ష్యల్లో పరిభ్రమిస్తున్నాయని నిరూపించిన గురుత్వాకర్షణ సిద్ధాంత కర్త?

– ఐసాక్ న్యూటన్

35. మానవ శరీరావయవ నిర్మాణాన్ని క్షుణ్ణంగా తెలిపిన వైద్య శాస్త్రజ్ఞుడు?

– వెసూవియస్

36. మానవ శరీరంలోని రక్త ప్రసరణను గూర్చి వివరించినవాడు?

– విలియం హార్వే

37. రోమన్ క్యాథలిక్ మత సంప్రదాయాలను వ్యతిరేకిస్తూ ప్రారంభమైన ఉద్యమం?

– ప్రొటెస్టెంట్ మత సంస్కరణోద్యమం

38. రోమన్ క్యాథలిక్ చర్చి అధికారాన్ని బహిరంగంగా వ్యతిరేకించిన వారిలో మొదటివాడు?

– మార్టిన్ లూథర్ కింగ్ (క్రీ.శ.1517)

39. మత సంస్కరణోద్యమాలు మొదట ఏ దేశాల నుంచి ప్రారంభమయ్యాయి?

– ఇంగ్లండ్, ఫ్రాన్స్

40. బైబిల్‌ను ఆంగ్లంలోకి అనువదించినవారు?

– జాన్ విక్లిఫ్

www.sakshieducation.com

**41. చర్చి అధికారాన్ని ఎదిరించి సజీవ దహనమయ్యే శిక్ష అనుభవించిన ఆచార్యుడు?**

– జాన్ హస్స్

**42. పాప పరిహార పత్రాలను అమ్మటానికి పదో పోప్ లియో చేత నియమితులైన మతాధికారి?**

– టెట్‌జెల్ (Tetzel)

**43. పాప పరిహార పత్రాలంటే?**

– ఆ పత్రాలను డబ్బుతో కొంటే చేసిన పాపాల నుంచి విముక్తి పొందుతారని పోప్ ప్రకటించాడు.

**44. పాప పరిహార పత్రాల అమ్మకానికి నిరసనగా ఉద్యమం మొదట ఎక్కడ ప్రారంభమయింది?**

– జర్మనీ

**45. పాప పరిహార పత్రాల అమ్మకానికి వ్యతిరేకంగా జర్మనీలో జరిగిన ఉద్యమానికి నాయకత్వం వహించిన ఆచార్యుడు, సన్యాసి?**

– మార్టిన్ లూథర్ కింగ్ (జర్మనీ)

**46. స్విట్జర్లాండ్‌లో ప్రొటెస్టెంట్ ఉద్యమానికి నాయకత్వం వహించి, నూతన జీవన విధానాన్ని ప్రతిపాదించినవాడు?**

– జాన్ కాల్విన్

**47. కాల్విన్ అనుయాయులను ఇంగ్లండ్, అమెరికాల్లో ప్యూరిటన్‌లు, స్కాట్లాండ్‌లో ప్రెస్బిటెరియన్‌లు అని పిలువగా ఫ్రాన్స్‌లో ఏమని పిలుస్తారు?**

– హ్యూజినాట్స్

**48. ఇంగ్లండ్ చర్చికి తానే అధిపతినని ప్రకటించుకున్న ఎనిమిదో హెన్రీ అనే రాజు, పోప్‌పై ఎందుకు తిరుగుబాటు చేశాడు?**

– తన భార్య కాథరిన్‌కు విడాకులివ్వడానికి పోప్ అనుమతించకపోవడం వల్ల

**49. ఇంగ్లండ్‌లో పోప్ అధికారాన్ని పూర్తిగా అంతం చేసిన ఇంగ్లండ్ రాణి?**

– మొదటి ఎలిజబెత్ రాణి (క్రీ.శ. 1559)

www.sakshieducation.com

**50. ప్రతిమత సంస్కరణోద్యమం అంటే?**

– రోమన్ క్యాథలిక్ చర్చి అధికారాన్ని మళ్లీ సంపాదించ తలపెట్టిన ఉద్యమం

**51. జెస్యూట్ సంఘపు పాఠశాలలను నెలకొల్పినవారు?**

– ప్రతి మత సంస్కరణ వాదులయిన క్యాథలిక్కులు

**52. ఇంగ్లండ్‌లో హింసలకు గురైన ప్యూరిటన్స్ ఎక్కడికి వలస వెళ్లారు?**

– అమెరికా సంయుక్త రాష్ట్రాలకు

**53. శతవర్ష సంగ్రామం (Hundred Years' War) ఏ దేశాల మధ్య జరిగింది?**

– ఇంగ్లండ్, ఫ్రాన్స్

**54. ప్రజలను ఉత్తేజపరిచి ఉత్తర ఫ్రాన్స్‌కు ఇంగ్లండ్ పాలన నుంచి విముక్తి కలిగించినవాడు?**

– జాన్ ఆఫ్ ఆర్క్

**55. రోజా పుష్పాల యుద్ధం (Wars of the Roses) ఎక్కడ జరిగింది?**

– ఇంగ్లండ్ (క్రీ.శ. 1455–58ల మధ్య ఇద్దరు ఫ్యూడల్ భూస్వాములు ఆధిపత్యం కోసం జరిగిన యుద్ధం

**56. యూరప్‌లో ఏర్పడిన మొట్టమొదటి జాతీయ రాజ్యం?**

– ఫ్రాన్స్

**57. రాజులకు నిరంకుశాధికారం లేదని, మానవులకు సహజ హక్కులు ఉన్నాయనే సిద్ధాంతాన్ని సమర్థించినవాడు?**

– జాన్ లాక్

**58. యూరప్‌లో వ్యక్తి స్వేచ్ఛకు గుర్తింపునిచ్చిన మొదటి దేశం?**

– ఇంగ్లండ్

**59. జాన్ లాక్ సిద్ధాంతాలు మొదట ఏ దేశంలో ఆచరణాత్మక రూపం ధరించాయి?**

– ఇంగ్లండ్

60. ఇంగ్లండ్‌లో రక్తరహిత విప్లవం ఎపుడు జరిగింది?

– 1688

61. అమెరికా విప్లవం ఎప్పుడు జరిగింది?

– క్రీ.శ. 1783

62. రాజుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలు 1789లో ఏ దేశంలో తిరగబడ్డారు?

– ఫ్రాన్స్ (ఫ్రెంచి విప్లవం)

63. ఉదారవాదం అంటే?

– రాజుల రాజరికపు నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రజల మత, రాజకీయ, ఆర్థిక, సామాజిక నిరసన ఉద్యమం.

64. ఉదారవాదంలోని కొన్ని ముఖ్యాంశాలు

– వ్యక్తి స్వేచ్ఛ, సమన్యాయ పాలన, శాంతిభద్రతల నిర్వహణ, వయోజన ఓటుహక్కు, స్వేచ్ఛాయుత ఎన్నికలు మొదలైనవి

65. స్పెయిన్‌లో క్యాథలిక్ చర్చి అధికారాల పునరుద్ధరణకై స్థాపించిన ''ఇగ్నేషియస్ లయోల'', అంటే?

– చర్చికే అంకితమైన ఏసు సైనికుల బృందం

www.sakshieducation.com